www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
24 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- కాంగ్రెస్ అభ్యర్థిగా మల్కాజ్ గిరి నుంచి పోటీచేస్తా
- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్

6



## గణనాధునికి దామోదర రాజనర్సింహ పూజలు

- నందిగామలో అన్నదాన కార్యక్రమం పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్
- అలరించిన నల్గొండ గద్దర్, మధుప్రియ పాటలు

7



## 112వ రోజు ప్రగతి యాత్ర

రూ.15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్

2



# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## పటేల్ గూడ బిఎస్ఆర్ కాలనీలో మంచినీటి నల్ల కనెక్షన్లు ప్రారంభం

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి :** వినాయక నవరాత్రులు పురస్కరించుకొని అమీన్ పూర్ మండలం, అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పటేల్ గూడ గ్రామ పరిధిలోని బిఎస్ఆర్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచినీటి నల్ల కనెక్షన్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యానికి అనుగుణంగా మిషన్ భగీరథ ద్వారా నూతన కాలనీలలో శరవేగంగా మంచినీటి నల్ల కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు. అనునిత్యం ప్రజల సంక్షేమ కోసం పాటు పడుతున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడోసారి నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, పటేల్ గూడా గ్రామ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, దయరా సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## వరల్డ్‌కప్ పోటీలకు ఉప్పల్ స్టేడియంలో పక్కా ఏర్పాట్లు

### రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

**విశాల భారతి, హైదరాబాద్:** ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్‌క్రికెట్ స్టేడియంలో 'ప్రపంచ కప్-2023' మ్యాచ్ నిర్వాహకులు, బీసీఐ ఆఫీసర్లు, హెచ్ సీఏ ఆఫీసర్లతో రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్ శనివారం కోఆర్డినేషన్ మీటింగ్‌నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రికెట్ వరల్డ్‌కప్‌పోటీలు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనవి కావడంతో

..మిగతా | 2 | లో

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం



**మేడిపల్లి,విశాలభారతి:** వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని వినాయక నిమజ్జనానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ కట్టపై అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు పక్కాగా చేశామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ

..మిగతా | 2 | లో



## దేశ మూలవాసులకు దిక్సూచి సత్య శోభక్ సమాజ్..

### భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మెశ్రామ్.

**ముషీరాబాద్,విశాలభారతి:** దేశ మూలవాసులకు దిక్సూచి సత్య శోభక్ సమాజ్ అని భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మెశ్రామ్ అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సత్య శోభక్ సమాజ్

..మిగతా | 2 | లో



# వరల్డ్‌కప్ పోటీలకు ఉప్పల్ స్టేడియంలో పక్కా ఏర్పాట్లు

## రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



**విశాల భారతి, హైదరాబాద్:** ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో 'ప్రపంచ కప్- 2023' మ్యాచ్ నిర్వాహకులు, బీసీఐ ఆఫీసర్లు, హెచ్‌సీఏ ఆఫీసర్లతో రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్ శనివారం కోఆర్డినేషన్ మీటింగ్‌నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రికెట్ వరల్డ్ కప్‌పోటీలు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనవి కావడంతో ఎలాంటి శాంతి భద్రత సమస్యలు లేకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భారీ స్థాయిలో క్రీడాభిమానులు ప్రేక్షకులు మ్యాచ్‌లను వీక్షించడానికి వచ్చే అవకాశం ఉన్నందున పక్కాగా ఏర్పాట్లు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. 29 న జరిగే వార్మప్ మ్యాచ్‌కు ప్లేయర్లు , బీసీసీఐ , ఐసీసీ అధికారులు తప్ప ప్రేక్షకులను ఎవరినీ అనుమతించటం లేదని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పోలీసు వారికి సహకరించ వలసిందిగా కోరారు. ఈ సమావేశంలో రిటైర్డ్‌డీజీపీ సీఆర్పీఎఫ్‌దుర్గా ప్రసాద్, డీసీపీ అభిషేక్ మహంతి, ఎస్వోటీ డీసీపీ గిరిధర్, డీసీపీ శ్రీబాల, ఏసీపీ నరేష్ రెడ్డి, ఏసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం

## పీర్జాదిగూడ మినీ ట్యాంక్ బండ్ పై ప్రత్యేకంగా క్రెన్ ఏర్పాటు

**మేడిపల్లి,విశాలభారతి:** వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని వినాయక నిమజ్జనానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ కట్టపై అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు పక్కాగా చేశామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. శోభాయాత్ర జరిగే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు అదేవిధంగా విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఉప్పల్ డిపో,మేడిపల్లి నుండి వరంగల్ జాతీయ రహదారి వెంట వచ్చే విగ్రహాలు KLM మీదుగా.... పీర్జాదిగూడ ఓల్డ్ విలేజ్, పర్వతాపూర్ నుండి వచ్చే వినాయకులను రామకృష్ణ నగర్ మీదుగా ఒక రూట్ మ్యాప్ ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతంలో ప్రత్యేకంగా క్రేన్‌లను ఏర్పాటు చేయటంతో పాటు, ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.విగ్రహాలను తీసుకు వచ్చే భక్తులు నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు. నిమజ్జనం సమయంలో చెరువు సమీపంలోకి చిన్న పిల్లలను పంపకుండా,మండప నిర్వాహకులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసులు పకడ్బందీ భద్రత ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు.

# తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- కాంగ్రెస్ అభ్యర్థిగా మల్కాజ్ గిరి నుంచి పోటీచేస్తా
- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్



**అల్వాల్, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు చేస్తున్నా తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నో వ్యయప్రయాసలకు కోర్చి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని విస్తారించిన తనపై స్వార్థ రాజకీయ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని ప్రయత్నాలు, ప్రచారం చేసిన కాంగ్రెస్ అభ్యర్థిగా మల్కాజ్ గిరి నుంచి పోటీచేసి గెలిచేసేది నేనేనని ఆయన ధీమా వ్యక్తంచేశారు.



# దేశ మూలవాసులకు దిక్సూచి సత్య శోభక్ సమాజ్

## భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మెశ్రామ్.

**ముషీరాబాద్,విశాలభారతి:** దేశ మూలవాసులకు దిక్సూచి సత్య శోభక్ సమాజ్ అని భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మెశ్రామ్ అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సత్య శోభక్ సమాజ్ 150 సంవత్సరాల మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు బట్టి చెన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వామన్ మెశ్రామ్, అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు జేబీ రాజు హాజరై మాట్లాడారు. వ్యవస్థ మార్పు కోసం సత్యన్వేషన్ సమాజాన్ని సృష్టించడం ఒక అత్యవసరం అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు ప్రారంభించిన సత్య శోభక్ సమాజ్ 150వ ఆవిర్భావ మహోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సత్య శోభక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు బట్టి చెన్నయ్య మాట్లాడుతూ సత్య శోభక్ సమాజ్ ఉద్యమ కొనసాగింపుగా తెలంగాణలో సత్య శోభక్ సమాజ్ నిర్మాణం చేసి పూలే దంపతులు ఆశించిన సమాజ నిర్మాణం కొరకు కృషి చేస్తూ సామాజిక బాధ్యత నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ కుమార్ మాట్లాడుతూ.. దేశం మూలవాసుల అసలైన సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం కేవలం సత్య శోభన్ సమాజ్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బాల శ్రీనివాస్, ప్రభాకర్, దాసు రామ్ నాయక్, జయరాజ్, మాస్టర్ జి తదితరులు హాజరై మాట్లాడారు.



# పేదప్రజల ఆరోగ్యానికి భరోసా 'సీఎం సహాయనిధి'

## షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్ నగర్,విశాలభారతి:** పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంతి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసాగా నిలుస్తోందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు.శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. పోమాల్ పల్లి గ్రామానికి చెందిన నిధురం పుష్పమ్మ రూ. 2లక్షలు, బొదునంపల్లి గ్రామానికి చెందిన ఎ.రాములమ్మకు 16వేలు, లింగంధన గ్రామానికి చెందిన ఎన్.పురుషోత్తంకు ఒక లక్ష, కాకునూర్ గ్రామానికి చెందిన చాకలి లింగంకు రూ. 36వేలు, చౌలపల్లి గ్రామానికి చెందిన బి.సత్తయ్యకు 52వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు.సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని, ఆపద సమయంలో రోగులను ఆదుకుంటూ వారికి భరోసా ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ జి. జగదీశ్వర్ గౌడ్, షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్గాల లక్ష్మీనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, అంజిరెడ్డి, జమాల్ ఖాన్, భూపాల్ రెడ్డి, టేకుల కోటేశ్వర్, సీమల శ్రీనివాస్,కానుగుల భాస్కర్, నాగిళ్ళ కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోట్ బుక్స్, గొడుగులు పంపిణీ

## అందజేసిన కేకేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** సూరారం 129 డివిజన్ పరిధి, షాపూర్ నగర్ జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు కూన కృష్ణ గౌడ్ మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ శనివారం రాత పుస్తకాలు, గడియారం, గొడుగులతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, ఇప్పటివరకు 18000 మంది విద్యార్థులకు ఇచ్చామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని మన కుత్బుల్లాపూర్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. పేద విద్యార్థుల చదువుకొరకు కూన కృష్ణా గౌడ్ మహాలక్ష్మి ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చండి శ్రీనివాస్, దుర్యోధన రావ్, బావిగడ్డ రవి, పత్తి రఘుపతి, సురేష్ గౌడ్, కూన రఘు గౌడ్, రాజేష్ మిశ్రా, రాజిరెడ్డి, దీపక్ అంబేకర్, వారాల మహేష్, సుశాంత్ గౌడ్, నేమూరి రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నాగరాజు, వేణు, సైదులు,చిలుక, జగన్, సంగీతా పాత్ర, విజయ లక్ష్మి, చందు, రఘు, సిద్దార్థ్, సంజయ్, ట్రస్ట్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులకు స్వచ్ఛమైన ఫిల్టర్ నీటిని అందిస్తా

- పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- ట్రస్ట్ ద్వారా మరో వినూత్న పథకం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ సుజల పథకంకు శ్రీకారం.
- షాద్ నగర్ నియోజక వర్గంలో 50 తండాల్లో 50 వాటర్ ప్లాంట్ల ఏర్పాటు



**షాద్ నగర్,విశాలభారతి:** నియోజకవర్గంలో అనేక గిరిజన తండాల్లో వాటర్ ప్లాంట్ సౌకర్యం లేక అపరిశుభ్రమైన నీటిని గిరిజనులు తాగుతున్నారని వారి కోసం పరిశుద్ధమైన జలాన్ని అందించేందుకు పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ సుజల కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ టౌన్షిప్ లోగల ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజక వర్గంలోని 250 నుండి సుమారు 300 జనాభా గల తండాల్లో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. దీనికోసం గిరిజన ప్రజలు ఆ తండాలకు సంబంధించిన యువత ఒక కమిటీ ద్వారా రాజకీయాలకు అతీతంగా తండాలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఒక దరఖాస్తు తమకు అందజేయాలని పేర్కొన్నారు. వారి దరఖాస్తులు పరిశీలించి రూ. 3.5 లక్షలతో ఒక సొంత గదితో పాటు ప్లాంట్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దీనికోసం స్థలం తండావాసులు స్థలం చూపాలని మిగతా కార్యక్రమాలు ట్రస్టు చూసుకుంటుందని అన్నారు. వాటర్ ప్లాంట్ నిర్వహణ కోసం బిందెకు ఒక రూపాయి నిర్వహణ ఖర్చు నామమాత్రంగా పెట్టి ఆ డబ్బుతో గిరిజన తండాలోని ఎవరికైనా నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పి ఆ డబ్బు వారే తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఒక సంవత్సరం పాటు వాటర్ ప్లాంట్ నిర్వహణను పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ స్వయంగా చూసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం గానీ, ఇతర ఏజెన్సీ సంస్థలు గాని, గ్రామ సర్పంచ్ గాని ప్లాంట్ నిర్వహణ చేపడితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారికే ప్లాంట్ అప్పచెప్తామని అన్నారు. వాటర్ ప్లాంట్ కార్యక్రమాలను నియోజక వర్గంలోని దొంతికుంట తండా, పుల్చర్ల కుంట తండా, కడియాల కుంట తండాలలో లాంచనంగా ప్రారంభిస్తామని అన్నారు.

**ట్రస్ట్ ద్వారా 28 సేవలు**

పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 28 సేవలు చేపట్టినట్టు చెప్పారు. ఇటీవల గత 45 రోజుల్లో రాఖీ చీరల పంపిణీ, హెల్మెట్ పంపిణీ, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రజల కోసం చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ప్రజలు విజయవంతం చేశారని మీడియా సహకారం కూడా మరువలేనిదని అన్నారు. ఇదివరకే 20వేల హెల్మెట్లు పంపిణీ చేశామని చెప్పారు. 9100 డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చామని, ఇంకా 5200 డ్రైవింగ్ లైసెన్సులు డిమాండ్ ఉందని వాటిని కూడా త్వరలోనే అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమడపురం నర్సింహా, నర్సింహా యాదవ్, ఇస్నాతీ శ్రీనివాస్, సుధాకరప్ప, మోహన్ సింగ్, లష్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఓయూలో ఎమ్మెల్యే చందర్ పుట్టినరోజు వేడుకలు

**ఓయూ,విశాల భారతి:** ఉద్యమాల పోరుగడ్డ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట శనివారం బి ఆర్ ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి క్యాదాసి రవికుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,రామగుండం నియోకవర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం మొక్క నాటారు. ఈ సంద్భంగా రవికుమార్ మాట్లాడుతూ. కేసిఆర్ సారధ్యంలో కోరుకంటి చందర్ అన్న నాయకత్వంలో రామగుండం నియోకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకుణ్ణి రామగుండం ప్రజలు మరొకసారి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనునిత్యం ప్రజలకోసం పరితపించే చందరన్న భవిష్యత్తులో మరెన్నో పదవులను పొందాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు రాము యాదవ్,విజయ్,శివ, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్ విశాల భారతి:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్రాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అద్యేక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులూ కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్ సభ్యులు, మరియు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# 112వ రోజు ప్రగతి యాత్ర

**రూ.15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్**





**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఎమ్మెల్యే కె పి వివేకానంద్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ రామకృష్ణ రావు, 7,11,12,13,&14 వ డివిజన్ల పరిధిలో ప్రగతి యాత్ర లో భాగంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రవికిరణ్, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీలతో, కలిసి పాద యాత్ర చేసారు.

పాదయాత్ర లో భాగంగా 15 కోట్ల వ్యయంతో నిజాంపేట్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ సహకారంతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వార్డ్ ని అభివృద్ధి పరిచామని ముక్యంగా నిజాంపేట్ పరిదిలో త్రాగునీటి కష్టాలను తొలగించి స్వచ్ఛమైన మంచి నీటి సరఫరా అందిస్తున్నామని అన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే నిజాంపేట్ అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. అనంతరం పెండింగ్లో ఉన్న పనులను త్వరతగినగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా డివిజన్ అధ్యక్షులు మరియు అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, మరియు సిబ్బంది, బస్తీ వాసులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మైనంపల్లి హనుమంత రావు నివాసంలో కాంగ్రెస్ కార్యకర్తల సందడి

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ మరియు మల్కాజిగిరి నియోజక వర్గాల నుంచి మైనం పల్లి నివాసానికి భారీగా వెళ్ళారు. కుత్బుల్లాపూర్ టి పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మైనంపల్లి హనుమంత రావుని మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ కొన్ని అపోహలు సృష్టించి రెండు నియోజక వర్గాల్లో కుత్బుల్లాపూర్ మరియు మల్కాజిగిరి నుండి పోటీ చేస్తానని కొందరు మాట్లాడే మాటల్లో వాస్తవం లేదని, మల్కాజిగిరి నియోజక వర్గం నుండి పోటీ చేస్తానని స్పష్టం చేసారు.

# విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com







## గణనాధునికి దామోదర రాజనర్సింహ పూజలు

- నందిగామలో అన్నదాన కార్యక్రమం
- పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్
- అలరించిన నల్గొండ గద్దర్, మధుప్రియ పాటలు



**పటాన్ చెరు,విశాలభారతి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సిడబ్ల్యుసి శాశ్వత కమిటీ ఆహ్వానితులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విక్రమ్ గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆయన పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా స్వాగతించి, సన్మానించారు. గాయకులు నల్గొండ గద్దర్ మధుప్రియ, గంగిరెడ్డి, లక్ష్మి భక్తి గీతాలు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్స్ గడ్డం శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్స్ సుధాకర్ గౌడ్, క్రిష్ణ, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీశైలం, మాజీ ఎంపీపీ జంగయ్య, శివానందం, శ్రీహరి, గోరెమీయ, మాజీ సర్పంచ్ రాములు, సుభాష్ గౌడ్, రాధాక్రిష్ణ, రాజిరెడ్డి, స్టేట్ ఎస్సి సెల్ కన్వీనర్ నరసింహ, అమీన్ పూర్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యూ సి ప్రెసిడెంట్ పటాన్ చెరు టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, రాజు గౌడ్, గోపాల క్రిష్ణ, అశోక్, వెంకట్ గౌడ్, కుమ్మరి శ్రీను, ఎర్రోళ్ల శ్రీను, షరీఫ్, నాగప్ప, గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కవితను కలిసిన..

## గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి బృందం





**పటాన్ చెరువిశాలభారతి :**
ఎమ్మెల్సీ కవితను శనివారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ నేతృత్వంలో మహిళా నేతల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. పటాన్ చెరు నియోజకవర్గం మహిళ ప్రజా ప్రతినిధులు, మహిళా నేతలు ఎమ్మెల్సీ కవితను కలిసిన శుభాభినందనలు తెలియజేశారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో కీలక పాత్ర పోషించారని వారు తెలిపారు. కార్యక్రమంలో పటాన్ చెరు జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా రాణి బాల్ రెడ్డి, గుమ్మడిదల ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ నీనా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గాయత్రి పాండు, నిర్మల ప్రభాకర్, అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ సతీమణి సునీత పాండురంగారెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ సతీమణి మెట్టు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ బిల్లు మోడి పాలన దక్షతకు నిదర్శనం



**మేడ్చల్, విశాలభారతి:** మహిళలకు 33 శాతం రిజ్వేషన్లు బిల్లు పార్లమెంట్ లో ఆమోదించడం మోడీ పాలనకు నిదర్శనం అని బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ మహిళా మోర్చ అధ్యక్షురాలు మల్లాడి హేమలత రెడ్డి అన్నారు. శనివారం బిల్లు పార్లమెంట్ ఆమోదించడంపై మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి పద్మాక్షి,ఉపాధ్యక్షురాలు అరుణ, భాగ్యశ్రీ,సుజాత మరియు స్థానిక మహిళలతో కలిసి,స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు...ఈ సందర్భంగా హేమలత రెడ్డి మాట్లాడుతూ చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ల ద్వారా రాబోయే అవకాశాలను ఒడిసి పట్టుకొని భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలిచేలా తమ పనితీరును కనబరుస్తూ ముందుకు వెళ్లేలా మహిళలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




## సెంచురీ ఆస్పత్రిలో ఉచిత ఈఎన్‌టీ శిబిరం

- ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా నిర్వహణ
- ముఖ్య అతిథులుగా 'నచ్చినవాడు' సినిమా హీరో, హీరోయిన్లు

**హైదరాబాద్, విశాల భారతి:** ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన సెంచురీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత ఈఎన్‌టీ శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా నచ్చినవాడు సినిమా హీరో లక్ష్మణ్ చిన్నా, హీరోయిన్లు కావ్యా రమేష్, ప్రేరణా భట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంచురీ ఆస్పత్రికి చెందిన ఈఎన్‌టీ వైద్య నిపుణుడు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ, "పుట్టినప్పటి నుంచే పిల్లలకు శబ్దాలు సరిగా వినపడుతున్నాయా లేదా అన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి. సాధారణంగా చిన్న పిల్లలు శబ్దం ఎటువైపు నుంచి వినపడితే అటువైపు తల, కళ్లు తిప్పుతారు. అలా తిప్పడాన్ని బట్టే వారి వినికిడి శక్తి ఎంత ఉందన్నదాన్ని తల్లిదండ్రులు అంచనా వేయగలగాలి. ఒకవేళ పిల్లలు ఎలాంటి శబ్దాలకూ స్పందించకపోతే వెంటనే వీలైనంత త్వరగా వాళ్లను ఈఎన్‌టీ వైద్యనిపుణుల వద్దకు తీసుకెళ్లి పరీక్షలు చేయించాలి. బంజారాహిల్స్‌లోని సెంచురీ ఆస్పత్రిలో చెవికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు ఉన్నాయి. ఇక్కడ వారికి తగిన పరీక్షలు చేసి, వారి వినికిడి శక్తిని అంచనా వేసి, అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా చేస్తాం. వినికిడి శక్తి మెరుగుపడితేనే వాళ్లకు త్వరగా మాటలు, భాష వస్తాయి. అప్పుడే కమ్యూనికేషన్ కూడా అభివృద్ధి చెందుతుంది. ఇక్కడ ఆస్పత్రిలో అన్ని వయసుల వారికి వినికిడి శక్తికి సంబంధించిన పరీక్షలు చేస్తాం" అని చెప్పారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ, "ప్రతిరోజూ మనకు మాట్లాడటంతో పాటు వినడం కూడా చాలా ముఖ్యం. వింటేనే దాని గురించి మనం బాగా ఆలోచించగలం. మన శరీరంలో అన్ని భాగాలూ ముఖ్యమే. అలాగే చెవి కూడా చాలా ముఖ్యం. అది సరిగా పనిచేస్తోందో లేదో చిన్నతనం నుంచి పెద్దవయసు వచ్చేవరకూ ప్రతి సందర్భంలోనూ చెక్ చేసుకోవాలి. మనకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ముందుగా గూగుల్‌లో వెతకడం కాకుండా.. ఏ సమస్య వస్తే దానికి సంబంధించిన వైద్యుడి వద్దకు వెళ్లి తగిన పరీక్షలు చేయించుకుని నిర్ధారించుకోవడం ముఖ్యం" అని వివరించారు. నచ్చినవాడు సినిమా హీరో లక్ష్మణ్ చిన్నా, హీరోయిన్లు కావ్యా రమేష్, ప్రేరణా భట్ కూడా నిత్యజీవితంలో వినికిడి శక్తికి ఉండే ప్రాధాన్యం గురించి వివరించారు. అవతలివారు చెప్పే మాటలు సరిగా వినిపించుకోలేకపోతే అది చాలా సమస్యలకు దారితీస్తుందని, అందువల్ల ఏ వయసువారైనా తమకు సరిగా వినిపిస్తోందో లేదో అన్న విషయాన్ని సరిచూసుకుని, అవసరమైతే తగిన వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు.






## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**మేడ్చల్, విశాలభారతి:** మహిళలందరకి 33 శాతం బిల్లు గర్వకారణంగా భావిస్తూ శనివారం మేడ్చల్ మండలంలోని మునిరాబాద్ గ్రామం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మేడ్చల్ మండల బీజేపీ మహిళ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ను కవిత అడిగితేనో ఇంకెవరో అడుగుతెనో అమలు చేసింది కాదని అన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఒకరి చెబితేనే పనిచేసే పద్ధతిలో నడవలేదు ఉదాహరణకి రామ మందిరం, ముస్లిం మహిళల కోసం త్రిపుల్ తలా క్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు అలాగే ఎన్నో చెప్పుకో తగిన అంశాలను నరేంద్ర మోదీ నాయకత్వంలో మాత్రమే సాధ్యమైందని పేర్కొన్నారు. ఇక ఈ 33% మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి చెప్పాలంటే మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఉంటూ అలాగే రాజకీయంలో కూడా మహిళలు అందరు ముందుండాలని అప్పుడే మహిళా రిజర్వేషన్ సంపూర్ణ అర్ధాన్ని ప్రపంచానికి చూపించిన వాళ్ళం అవుతామని అన్నారు. మేడ్చల్ మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి గణేష్, రాజేశ్వరి మధు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుంది

**మునిగొండ శేఖర్**



**మేడ్చల్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్ అన్నారు. శనివారం మేడ్చల్ మండల్ డబిల్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని సీఎం కేసీఆర్ లాగా మాట ఇచ్చి తప్పుకోవడం రాదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తుక్కుగూడ సభలో ఆరు పథకాలకు గ్యారెంటీ స్కీం లక్షలాది మంది సాక్షిగా ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే మాటమార్చే ప్రసక్తే ఉండదని అది ఏది ఏమైనా అమలుపర్చి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవరావు, విగ్నేశ్వర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, బాలు ముదిరాజ్, మురళి, ఆకుల రాజు, సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న ప్రజావాణి కార్యక్రమం రద్దు

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆమోయ్ కుమార్**



**మేడ్చల్,విశాలభారతి:** జిల్లాలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఈనెల 25న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజున జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు, ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ మరియు వివిధ సమావేశాలు ఉన్నందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# ఉద్యమకారుడికి టికెట్ ఇవ్వాలి

**అల్వాల్ ,విశాలభారతి:** మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆ ఎమ్మెల్యే టికెట్ పై బిఆర్ఎస్ ఆశవహులు సిద్ధం అయ్యారు. మంత్రి మల్లారెడ్డి అల్లుడు రాజశేఖర్ రెడ్డి టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతోంది.దీంతో స్థానికుడు ఉద్యమకారులు కాకుండ వేరే వాళ్ళకు టికెట్ ఇవ్వొద్దని స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అల్వాల్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఢిల్లీ పరమేష్ మాట్లాడారు. స్థానికేతులకు,ఉద్యమకారులకు కాకుండా ఇంకెవరికీ టికెట్ ఇచ్చిన సహకరించమని ఉద్యమకారులు నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తమ నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకుని అధిష్టానం నిర్ణయం తీసుకోవాలి అన్నారు.







# ముగిసిన ఓయూ సిఎఫ్ఆర్డీ రీసెర్చ్ బేస్డ్ పెడగోగికల్ వర్క్‌షాప్

**అనేక బోధన అంశలపై చర్చ,**
**విజయవంతం గా ముగింపు**

**ఓయూ,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (సిఎఫ్ఆర్డి)లో లైఫ్ సైన్స్ ఉపాధ్యాయుల కోసం పరిశోధన ఆధారిత బోధనా సాధనాలు అనే అంశంపై గత మూడు రోజుల వర్క్‌షాప్ శనివారం విజయవంతం గా ముగిసింది. ప్రముఖ మోటివేషనల్ వక్త మరియు సినీ నటుడు, కె వి ప్రదీప్ మాట్లాడుతూ 'స్క్రీనేజర్స్' అయిన నేటి విద్యార్థులను ఉపాధ్యాయులు, వారి ఇష్టాలు మరియు ప్రాధాన్యతలను స్వీకరించడం ద్వారా సమతుల్య మార్గంలో ఎలా తీర్చిదిద్దాలో వివరించారు.ఓయూ లోని సైకాలజీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ పి స్వాతి, విద్యార్థిని మెరుగైన అభ్యాసకుడిగా ఎదగడానికి సహాయపడే బోధనా వ్యూహాలలో భావోద్వేగ మేధస్సు మరియు తాదాత్మ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథిగా, హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్ ఎన్ ఐ ఎన్ సైంటిస్ట్ మరియు గ్రూప్ లీడర్ అయిన డాక్టర్ కె రాజేందర్ రావు, గ్రామంలోని పాఠశాల రోజుల నుండి తన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అక్కడ అభ్యాసంలో ఆచరణాత్మక విధానాలు తనకి బలమైన పునాదిని నిర్మించడంలో సహాయపడింది అని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల కోసం ఇటువంటి బోధనా వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదపడుతుందని వర్క్షాప్ ప్రాముఖ్యతను ఆయన వివరించారు.అయిన నిర్వాహకులను అభినందించారు. సెషన్‌కు గౌరవ అతిథిగా సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి వీరయ్య మాట్లాడుతూ. యుసిఎస్, ఒయు, పరిశోధన ఆధారిత బోధనలో ఉపాధ్యాయుల అంకితభావం ప్రాముఖ్యతను వివరించారు. ఇది సైన్స్‌ను కెరీర్‌గా ఎంచుకోవడంలో విద్యార్థులను ప్రేరేపిస్తుంది. ఇటీవలి కాలంలో, సైన్స్‌లో వృత్తిపరమైన అవకాశాలు ఆర్ & డి ఫార్మా, బయోటెక్, ఆరోగ్యం, మొదలైన అనేక రంగాలలో ఉన్నాయి. సి ఎఫ్ ఆర్డీ ,ఓయూ కన్వీనర్ మరియు డైరెక్టర్ ప్రొ. సందీప్త బూర్గుల వర్క్‌షాప్ ప్రొసీడింగ్‌లను వివరించారు. అనేక తరగతి గది కార్యకలాపాలు, రోల్ ప్లే గేమ్స్, ప్రాక్టికల్ మోడల్ బేస్డ్ లెర్నింగ్ మెథడ్స్, ఫ్యూచరిస్టిక్ ఆగ్మెంటెడ్ రియాలిటీ బేస్డ్ లెర్నింగ్ టూల్స్ (కేరస్ ఇన్ఫోసిస్టమ్స్, హైదరాబాద్), ప్రేరణాత్మక ఉపన్యాసాలు మరియు బోధనఅభ్యాసానికి సంబంధించిన మానసిక అంశాలపై జరిగిన సెషన్లు, వర్క్ షాప్ లో పాల్గొన్న వారిని ఉత్తేజపరిచాయని ఆమె అన్నారు. ఓయూలోని మైక్రోబయాలజీ విభాగంలో వర్క్‌షాప్ కోఆర్డినేటర్ మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ హమీదా బీ అధ్యక్షత వహించి, సైన్స్ సబ్జెక్టుకే పరిమితం కాకుండా ఉపాధ్యాయులందరికీ ఇటువంటి వర్క్‌షాప్‌ల ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాల్గొనేవారికి, మరియు సి ఎఫ్ ఆర్డీ లోని మొత్తం సిబ్బందికి ఆమె అధికారికంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు తమ తరగతి గది బోధనా వ్యూహాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో నైపుణ్యం సాధించాలని ఆమె వ్యాఖ్యానించారు. తెలంగాణలోని కళాశాలల నుంచి పలువురు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నగర్ కాలనీలో ఘనంగా గణపయ్య పూజలు

**డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్**



**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ చెంగిచెర్ల లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్తలక్ష్మి రవి గౌడ్ పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం లడ్డు వేలంపాట నిర్వహించడం జరిగింది.లడ్డు వేలంపాటలో రూ. 18000/ కాలిని అధ్యక్షులు G. నర్సింహచారి . దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. అన్న దానంకు సహకరించిన వారు. M. సర్వత్య, సోమలక్ష్మి దంపతులు వారి కుమారుడు M. సాయికృష్ణ సాహిత్య దంపతులు.. H. శ్రీవష్ కూమార్ గౌతమి దంపతులు. సురేష్ రెడ్డి. వీరాంజన్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు గణేష్ తుర్నప్రసన్న దంపతులు. ప్రెసిడెంట్ నరసింహ చారి. వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్. జనరల్. జాయింట్. సలహాదారులు రమణారెడ్డి. వెంకటయ్య. సందీప్. రాములు. కమలాకర్ రెడ్డి. రామకోటేశ్వరరావు. వెంకటేష్. నవీన్ కుమార్. రాజు. రాజారెడ్డి. గణేష్ పాల్గొన్నారు.

# బోడుప్పల్ రాజలింగం కాలనీ ఫేస్1లో సిసి రోడ్డు శంకుస్థాపన

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న**
**మేయర్ సామల బుచ్చిరెడ్డి.**



**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని రాజలింగం కాలనీ ఫేస్1 లో కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేయర్ సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.కొత్త దుర్గమ్మ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానని,రాజలింగం కాలనీ ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నాణ్యతలో రాజీ పడకుండా సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్కు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్, రాజలింగం కాలనీ పేజ్ వన్ అధ్యక్షుడు మల్లేష్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.